GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
శనివారం 21-3-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# మురుగు కూపంలో మైలర్‌దేవ్‌పల్లి..
# నరకప్రాయంగా ఓల్డ్ కర్నూల్ రోడ్డు

- డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం.. దుర్గంధంతో ప్రయాణికుల ఇక్కట్లు
- తాత్కాలిక మరమ్మతులతో కాలక్షేపం చేస్తున్న అధికారులు





8లో

## విద్య రంగాన్ని విస్మరించిన ప్రభుత్వం

- బడ్జెట్ లో విద్య రంగానికి మొండి చేయి
- కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అరకోరా నిధులు
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రులు దగ్ధం




6లో

## నాగోల్–రాయదుర్గం మార్గంలో ఆగిన మెట్రో

**30 నిమిషాల పాటు నిలిచిన సేవలు**



హైదరాబాద్ మెట్రో రైలు సాంకేతిక కారణాలతో మళ్లీ ఆగింది. ఈ మధ్య కాలంలో తరచూ ఎక్కడపడితే అక్కడ ఆగిపోతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా శుక్రవారం ఉదయం నాగోల్–రాయదుర్గం మార్గంలోని జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు స్టేషన్ దగ్గర రెండువైపుల నుంచి రాకపోకలు సాగించే రైళ్లు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు 30 నిమిషాలకు పైగా వేచి చూడాల్సి వచ్చింది. అమీర్‌పేట–రాయదుర్గం మార్గంలో నిత్యం వేలాది మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు రాకపోకలు సాగిస్తుంటారు. ఉదయం 8 గంటల నుంచి 11 గంటల దాకా ఆ మార్గంలో రాకపోకలు సాగించే రైళ్లు విపరీతమైన రద్దీతో ఉంటాయి. ఎప్పుడు పడితే అప్పుడు, ఎక్కడ పడితే అక్కడే మెట్రో రైళ్లు ఆగిపోతుండటంతో ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. నిర్వహణలోపం, మెట్రో అధికారులు అప్రమత్తంగా ఉండకపోవడం వల్లే తరచూ సాంకేతిక సమస్యలు వస్తున్నాయని ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# ప్రకృతి మిత్ర ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పిచ్చుకల దినోత్సవం



**మంచిర్యాల,(క్రైమ్ మిర్రర్):** ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాలలోని కలెక్టరేట్ రోడ్డులో "ప్రకృతి మిత్ర" స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిచ్చుకల సంరక్షణపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. వెదురు, కర్ర, గడ్డి, మట్టి వంటి సహజ పదార్థాలతో తయారు చేసిన పిచ్చుకల గూళు ్లు, మట్టి పాత్రలు, వాటి ఆహారం అయిన జొన్న గొలుసులు, ధాన్యాలతో రూపొందించిన ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకుంది. పిచ్చుకల సంరక్షణపై ప్లకార్డులు ప్రదర్శించి, నినాదాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా ప్రకృతి మిత్ర సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, పర్యావరణవేత్త గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ, 2024లో ప్రారంభమైన ఈ సంస్థ లక్ష్యాలను వివరించారు. భూమిపై ప్రతి పౌరుడు పర్యావరణానికి హాని కలిగించని జీవన విధానాన్ని అలవరుచుకుని ప్రకృతి మిత్రులుగా మారాలని పిలుపునిచ్చారు. ఎండాకాలంలో పిచ్చుకల కోసం ఇంటి పరిసరాల్లో మట్టి పాత్రల్లో నీరు, ధాన్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పక్షులను కాపాడటం అంటే ప్రకృతిని కాపాడినట్టేనని, ఒక చెట్టు నాటడం అనేది అనేక పక్షులకు నివాసం కల్పించినట్టేనని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన మంచిర్యాల నగర పాలక సంస్థ 11వ డివిజన్ కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ మాట్లాడుతూ, పిచ్చుకలు ఉన్న ప్రదేశాల్లో పరిసరాలు శు భ్రంగా ఉంటాయని తెలిపారు. అవి హానికర క్రిమి కీటకాలను తింటూ పర్యావరణ సమతుల్యతను కాపాడుతున్నాయని అన్నారు. తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ మాట్లాడుతూ, పిచ్చుకలు ప్రకృతి పరిరక్షణలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని, వేసవిలో వాటి కోసం నీరు, ఆహారం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అ న్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఎన్నికైన కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణను శాలువాతో సన్మానించి, పచ్చని మొక్కను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ జిల్లా కార్యాలయం ఏఓ పొన్న మల్లయ్య, ప్రముఖ న్యాయవాదులు అలేఖ్యనటేశ్వర్, పశువైద్యాధికారి డా. గుల్లపల్లి శంకర్ లింగం, మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి కిష్టయ్య, సినీ గేయ రచయిత అక్కల చంద్రమౌళి, ప్రకృతి మిత్ర సభ్యులు మహేందర్, వంశీ, పి. స్వర్ణ, కె. శోభ, సునీత, రాధ, శరత్ చంద్ర, రాజశేఖర్ తదితరులు, పిచ్చుకల ప్రేమికులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్లో భాగంగా మేయర్ పర్యటన



**మంచిర్యాల,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ"లో భాగంగా నిర్వహించిన కార్యక్రమాలు ప్రజలలో విశేష స్పందనను రేకెత్తిస్తున్నాయి.ప్రజల సంక్షేమం,పట్టణాల అభివృద్ధి, పరిశు భ్రతతో పాటుగా ఆరోగ్య భద్రత లక్ష్యంగా ఈకార్యక్రమం కొనసాగుతోంది.ఈనేపథ్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది."మంచిర్యాల శుభ్రత – ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత"అనే నినాదంతో చేపట్టిన ఈ స్పెషల్ డ్రైవ్లో స్థానిక ప్రజలు,ప్రజాప్రతినిధులు చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి 19వ డివిజన్ కార్పొరేటర్ కాకుల వరలక్ష్మి యువరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంచిర్యాల కార్పొరేషన్ మేయర్ ధర్నీ మధుకర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య పాల్గొన్నారు. మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తూముల నరేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి తదితర నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈప్రత్యేక డ్రైవ్లో భాగంగా రోడ్ల శుభ్రత,చెత్త తొలగింపు,కాలువల శుద్ధి, ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపట్టారు.ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత ఎంత ముఖ్యమో నాయకులు వివరించారు.ఈసందర్భంగా మేయర్ ధర్నీ మధుకర్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు.డిప్యూటీ మేయర్ సల్ల రమ్య కూడా ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెరిగి,ఆరోగ్య భద్రతకు బలమైన పునాది పడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగించనున్నట్లు తెలిపారు.



# కాంగ్రెస్ హామీలు వెంటనే అమలు చేయాలి

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్

**మంచిర్యాల,(క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని మంచిర్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్ డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి పిలుపు మేరకు ఆయన ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించి, కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నగునూరి వెంకటేశ్వర గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. ముఖ్యంగా రైతు భరోసా నిధులు విడుదల చేయడంలో ఆలస్యం జరుగుతోందని, వెంటనే పెండింగ్ బిల్లులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. రైతులు ఆరుగాలం కష్టపడి పంటలు పండించినా, అతివృష్టి, అనావృష్టి, అకాల వర్షాల కారణంగా భారీ నష్టాలు చవిచూస్తున్నారని తెలిపారు. సరైన దిగుబడులు రాకపోవడం, గిట్టుబాటు ధరలు లేకపోవడం వల్ల రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పంటల బీమా పథకం అమలు చేస్తామని, రైతుల ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. అయితే ఇప్పటికీ ఆ పథకం అమలు కాలేదని విమర్శించారు. గత వానాకాలంలో అధిక వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్నప్పటికీ రైతులకు సరైన పరిహారం అందలేదని తెలిపారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకాన్ని అమలు చేస్తే ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు భరోసా కలుగుతుందని, నష్టపరిహారం సకాలంలో అందుతుందని అన్నారు. దీంతో రైతుల ఆత్మవిశ్వాసం పెరిగి వ్యవసాయ రంగం స్థిరపడుతుందని పేర్కొన్నారు. రాబోయే వానాకాలం సీజన్ నుంచైనా రాష్ట్రంలో పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదనంగా, రైతు భరోసా కింద ఎకరానికి సంవత్సరానికి 15 వేల చొప్పున పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని, రైతు రుణమాఫీ కింద 2 లక్షల వరకు బకాయిలను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే ఆమరాజుల శ్రీదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోయల ఎమాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ తదితరులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ నిర్వహణకు ఈద్గాలో ఏర్పాట్లు

**మంచిర్యాల,(క్రైమ్ మిర్రర్):** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మంచిర్యాల పట్టణంలో ప్రత్యేక ఉత్సాహం నెలకొంది.19వ డివిజన్ ఆండాలమ్మ కాలనీలోని ఈద్గా వద్ద కార్పొరేటర్ కాకుల వరలక్ష్మి యువరాజ్ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. మున్సిపల్ సిబ్బందితో ఈద్గా ప్రాంగణాన్ని పూర్తిగా శుభ్రం చేయించి,చెత్తా చెదారాన్ని తొలగించారు.నమాజ్కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటి సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ముస్లింలు ఇక్కడికి వచ్చి నమాజ్ నిర్వహించనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేస్తున్నామని కార్పొరేటర్ తెలిపారు.ఈ చర్యలు భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా చేపట్టినవని ఆమె పేర్కొన్నారు.

# అందరి సహకారంతో దేవాలయం అభివృద్ధి చేస్తా..

- శ్రీ ఎల్లకొండ పార్వతీ పరమేశ్వర ఆలయ చైర్మన్ పట్లోళ్ల భరత్ రెడ్డి.
- దేవాలయ దేవాలయ నూతన పాలకమండలిగా ప్రమాణస్వీకారం చేస్తున్న చైర్మన్,సభ్యుల

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** అందరి సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని శ్రీ ఎల్లకొండ పార్వతీ పరమేశ్వర ఆలయ చైర్మన్ పట్లోళ్ల భరత్ రెడ్డి అన్నారు.శుక్రవారం నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామంలో శ్రీ ఎల్లకొండ పార్వతీపరమేశ్వర దేవాలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది.ఆలయ చైర్మన్ పట్లోళ్ల భరత్ రెడ్డి,వైస్ చైర్మన్లు బయన్న గూడెం సీతారాం, పెంటని బుచ్చయ్య,కమిటీ సభ్యులుగా బేగరి శంకరయ్య, చాకలి లింగం,ముష్టి అశోక్,చాకలి అనంతయ్య, నర్సిములు,వడ్ల మొనప్ప,సంగని పరమేష్,గౌరవ సలహాదారులు శ్రీపాద,కావలి శర్మ,సత్యనారాయణ,సింగపురం కిష్టయ్య, కొత్లపురం చంద్రయ్యలను గ్రామపంచాయతీ పాలకవర్గంసభ్యులు,గ్రామస్తులు పూజారులు దేవాలయ సన్నిధిలో ప్రమాణస్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పట్లోళ్ల భరత్ రెడ్డి మాట్లాడుతూ



స్వామిఅమ్మవార్లకు వారికి సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు.ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమష్టి కృషితో చర్యలు తీసుకుంటామన్నారు.తమ నియామకానికి కృషి చేసిన గ్రామస్తుల ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో విలువలు పెంచాలి

- ఎండి జహంగీర్
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** రాజకీయాల్లో అధికార ప్రతిపక్షం రాజకీయ విలువల్ని మర్చిపోయి ఒకరిపై ఒకరుదుర్భసలాడుకోవడం రాజకీయ విలువల్ని కోల్పోయే విధంగావ్యవహరిస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ ఆవేదన వ్యక్తంచేశారు.శుక్రవారంవలిగొండ మండల కేంద్రంలో సిపిఎం జిల్లా కమిటీ చేపట్టిన ఇంటింటి సిపిఎం కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులు రాజకీయ విలువలను కోల్పోయి దుర్భాషలాడుకోవడం దుర్మార్గమని ఇది రాజకీయాల్లో ప్రజా ప్రతినిధుల గౌరవాన్ని తగ్గిస్తుందని అన్నారు. అనేక ప్రజాసమస్యలు పెండింగ్లో ఉన్నాయని వాటన్నిటినిగౌరవప్రదమైన చర్చల ద్వారా పరిష్కారం చేయాలి, కొన్ని సందర్భాల్లో తాము ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలు అనే విషయాలను కూడా మర్చిపోయి,ఈ రకంగావ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు గతంలో అనేకమందిముఖ్యమంత్రిగా మంత్రులుగా ఎమ్మెల్యేలుగా పనిచేసి రాష్ట్రానికి గౌరవాన్నితెచ్చిపెట్టారని ప్రస్తుతం తెలంగాణ ఏర్పడిన



తర్వాత ఒకరిపై ఒకరువ్యక్తిగత దూషణలకు దిగడం పార్లమెంటేతర భాషను వాడుతూ రాజకీయాలనుఅపహాస్యం చేస్తున్నారని ఇప్పటికైనా తమ భాషను మార్చుకొని ప్రజల సమస్యలపై చర్చించి వాటికి పరిష్కారం చూపాలనికోరారు.ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్,నాయకులు కొండూరు సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి స్పాట్ బకాయిలు చెల్లించండి!

- పిఆర్టియు టి ఎస్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** గత సంవత్సరము 10వ తరగతి స్పాట్ బకాయిలను వెంటనే చెల్లించాలని జిల్లా పిఆర్టియు తెలంగాణ అసోసియేట్ అధ్యక్షులు రాముడు నాయక్ , గౌరవాధ్యక్షులు ఆమరసింహారెడ్డి, జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మహిళా అధ్యక్షులు శ్రీమతి పుష్పవతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సాయిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ఎనిమిది సంవత్సరాల నుంచి పదవ తరగతి స్పాట్ రేట్లను ప్రభుత్వం పెంచలేదని, అదేవిధంగా స్పాట్ సెంటర్లలో ఉపాధ్యాయులకు కనీస వసతులు కల్పించాలని జిల్లా అధికారులను కోరారు. గత రెండు మూడు సంవత్సరాల నుంచి ఇంటర్మీడియట్ స్పాట్ రేట్లను ప్రభుత్వం పెంచుతూ వస్తుంది, కానీ అదే పదవ తరగతి స్పాట్ రెట్లను పెంచడం లేదు. మరియు దానికి సంబంధించిన వాటికి బకాయిలు పెట్టడం జరుగుతుంది. కావున తక్షణమే ప్రభుత్వం స్పాట్రేట్లు పెంచుతూ గత సంవత్సరం బకాయిలను విడుదల చేయాలని పేర్కొన్నారు. వచ్చేనెల 1వ తేదీన ప్రారంభమయ్యే స్పాట్ కేంద్రాలకు స్పెషల్ అసిస్టెంట్లుగా నియమింపడే ఎస్జీటీ ఉపాధ్యాయులకు దినసరి కూలీల కంటే తక్కువ రేట్లు ఉన్నాయని , అదేవిధంగా ఏకోపాధ్యాయ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులను స్పెషల్ అసిస్టెంట్లుగా వేయరాదని, జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉన్న ఉపాధ్యాయులను మాత్రమే స్పెషల్ అసిస్టెంట్లుగా తీసుకోవాలని వారు కోరారు. జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శివరామకృష్ణ గౌడ్, జిల్లా ట్రెజరర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ గురుకులాల్లో ఇంటర్ ప్రవేశాలకు నోటిఫికేషన్

- ఏప్రిల్ 15 వరకు దరఖాస్తు గడువు
- మే 3వ తేదీ ప్రవేశ పరీక్ష...
- చౌటుప్పల్ బాలికల గురుకుల ప్రిన్సిపల్ టీ. విజిత



**చౌటుప్పల్,మార్చి 20, క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాసంస్థల సొసైటీ ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైనట్లు చౌటుప్పల్ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ టీ.విజిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 35 గురుకుల జూనియర్ కళాశాలలు, 93 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశాలకు దరఖాస్తులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. ఎంపీసీ, బైపిసి, ఎంఈసి, సీఈసీ గ్రూపులో ప్రవేశం కోరుకునే విద్యార్థులు ఆన్లైన్ ద్వారా వచ్చేనెల ఏప్రిల్ 15వ తేదీ లోపు ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు మే 3వ తేదీన ప్రవేశ్క పరీక్ష విద్యార్థులకు కేటాయించిన పరీక్ష కేంద్రాలలో ఉంటుందన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన లేదా ప్రస్తుతం పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు అర్హులన్నారు. ప్రవేశ పరీక్షలో వచ్చిన మెరిట్, రిజర్వేషన్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ ఉంటుందని, ఇట్టి చక్కటి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ టి.విజిత తెలిపారు.

# ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మొగుదాల పావని రమేష్ గౌడ్



**చౌటుప్పల్, మార్చి 20, క్రైమ్ మిర్రర్ :** పేదల కోసం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి, సొంతింటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో ఏనుగు మల్లమ్మ నర్సిరెడ్డి,19వ వార్డులో మలిగే లింగమ్మ, పబ్బు కవిత లు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గౌరవప్రదమైన జీవితాన్ని గడపటానికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలే నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,కౌన్సిలర్లు పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, చింతల ఉమామహేశ్వరి, పిల్లలమరి మధుసూదన్, ఏఎంసి డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్, షాది ఖానా చైర్మన్ ఎండి కరీం, డిసిసి కార్యదర్శి చింతల సాయిలు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగొని మౌనిక గౌడ్, జవహార్ బాల్ మంచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెద్దగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ ఉపాధ్యక్షులు మాదాని గోపాల్, కాంగ్రెస్ పార్టీ 17వ వార్డు అధ్యక్షులు ఎస్కే యూసుఫ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాదానీ రాధా, మహమ్మద్ తాజ్, కోట్ల సాయి,17,19, వార్డు నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులుగా పాలుట్ల ప్రేమ్ కుమార్.



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** తెలంగాణ దళిత సంక్షేమ సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడిగా మునుగోడు మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన పాలుట్ల ప్రేమ్ కుమార్ ను నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర అధ్యక్షుడు గుర్రాల పరమేష్ నియామక పత్రం అందజేశారు.. ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులుగా బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షులకు ఎన్నికలకు సహకరించిన సురిగి నరసింహా గౌడు కు తెలంగాణ దళిత సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు బోయపర్తి మల్లేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. దళితుల సమస్యలపై పోరాటం చేస్తా అన్నారు..

# ఘనంగా రామాలయంలో పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు

### ఉగాది పచ్చడి పంపిణీ

**మునుగోడు (మార్చ్ 19) క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీ పరా భవ నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.. ఆలయములో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు..ఆలయ అర్చకులు బొల్లోజు శ్రీకాంత్ పంచాంగం చదివి వినిపించారు.. భక్తులకు ఉగాది పచ్చడి అందజేశారు.. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. గాదరి శరణార్థి,గోలి చెన్నకేశవులు, గోలి మారయ్య, పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్, ముచ్చపోతుల వెంకటేశ్వర్లు, పెరుమాళ్ళ ప్రణయ్ కుమార్, ముచ్చపోతుల బాలరాజు, కట్ట నరసింహ,, దాసరి సాయి కుమార్, ముచ్చపోతుల భరత్, గాలి జీవన్, గంగుల కృష్ణయ్య, బొంత లింగస్వామి, శంకర్ , గ్రామస్థులు పాల్గొన్నారు.





# రాష్ట్ర బడ్జెట్లో విద్యార్థులకు తీవ్ర అన్యాయం

**ఫీజురియంబర్స్మెంట్ కు నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు**

**పల్లగొర్ల మోదీ రాందేవ్**



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగాన్ని తీవ్ర అన్యాయం చేసిందన్నారు.నార్కట్పల్లి బీసీ భవన్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3.24లక్షల కోట్ల బడ్జెట్లో విద్యా రంగానికి కేవలం 8 శాతం అంటే 26674నిధులు కేటాయించడం అన్యాయం రాజ్యాంగంలోని కోటరీ కమిషన్ విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించాలంటే కేవలం 8 శాతం నిధులుకేటాయించడం అన్యాయం ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల ఊసే లేదు 4,000 నిరుద్యోగ భృతి రెండు లక్షల ఉద్యోగాలను గోవింద కొట్టారు,ప్రభుత్వానికి మూసి ప్రాజెక్టు ఫోర్త్ సిటీకి లక్షల కోట్లు ఉంటాయి అలాగే స్కైవర్లు ఫ్లై ఓవర్లు నిర్మించడానికి డబ్బులు ఉంటాయి కానీ విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు లేవంటారా కమీషన్లు వచ్చే పథకాలకే బడ్జెట్ కేటాయింపులు చేశారు,ఇతర రాష్ట్రాల విద్యకుప్రాధాన్యమిస్తూ వాళ్ల రాష్ట్ర బడ్జెట్లో బీహార్ 19 శాతం నిధులు మధ్యప్రదేశ్ 17 శాతం, రాజస్థాన్ 16 శాతం కేరళ 14 శాతం పక్కనున్న తమిళనాడు 13.5 శాతం నిధులు ఆయా రాష్ట్రాలు విద్యకు పెద్దపీట వేసి పరిపాలన చేస్తుంటే తెలంగాణలో మాత్రం విద్యార్థులను బిచ్చమెత్తుకునే బతుకులు చేసింది ప్రభుత్వం చేసిన 10 లక్షల కోట్ల అప్పుల్లో విద్యారంగానికి ఒక్క రూపాయి గిట్ల కేటాయించలేదు అయినా అప్పులు మాత్రం పేదలపై మోపుతున్నారు బడ్జెట్లో సంక్షేమ హాస్టళ్లకు మెస్చార్జీలు ఇస్తామన్న ఆలోచన లేదు విద్యా కమిషన్ను వెంటనే ఇంప్లిమెంట్ చేయాలి,యూనివర్సిటీల అభివృద్ధి చేస్తామని చెప్పి నీరుగాయించారు. కొత్త యూనివర్సిటీల మాటే లేదు విద్యను వ్యాపారం చేయొద్దని భారత రాజ్యాంగంలో ఉన్న విద్యని వ్యాపారస్తుల చేతులో పెట్టి విద్యార్థులతో చెలగాటలాడుతున్నారు.ఈ ప్రభుత్వ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే విద్యార్థిల సమస్యలను పరిష్కరించాలి బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులుకేటాయించాలి పేద విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నారు.లేనిఎడల ఎంపీ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున మిలిటెంట్ఉద్యమాలు చేస్తాం కాంగ్రెస్ ఎమ్మెల్యే ఎంపీ మంత్రులను గెలవుట్ చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, నాగిళ్ల యాదయ్య, మేకల రాములు, లతీఫ్,కప్పల నరసింహ,పీట్ల దుర్గయ్య, మొయినుద్దీన్,బాలు, రుద్రారం యాదయ్య, మత్స్యగిరి,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్షల్లో చందానగర్ శ్రీచైతన్య స్కూల్ విద్యార్థుల

**ఘన విజయం....**



**చందానగర్ క్రైమ్ మిర్రర్ :** శ్రీ చైతన్య చందానగర్ విద్యార్థులు 2025-26 అకాడమిక్ సంవత్సరంలో మరో విజయాన్ని కైవసం చేసుకున్నారు . ఈ సంవత్సరానికిగాను జరిగిన ఐ.ఎన్.టి.ఎస్.ఓ (×చీూూ) పరిక్షల్లో విజేతలుగా నిలిచారని స్కూల్ యాజమాన్యం తెలిపింది. ఈ పరీక్షల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. మొదటి నిలిచిన ప్రైజ్ విజేతగా 6వ తరగతి విద్యార్థి జి.తరుణ్ సాయి ట్యాబ్ (గెలుచుకున్నాడు).టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా అందుకున్నాడు. బ్రాంచ్ మొత్తులో 54 మంది ! విద్యార్థులు స్వర్ణ పతకాలు మరియు ఇతర బహుమతులను గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి జోన్ ఏజీఎం శివరాదుకృష్ణ, ఆర్ ఐ పద్మజ, హైస్కూల్ జోనల్ కోఆర్డినేటర్ వెంకట శివ, ప్రైమరీ కోఆర్డినేటర్ అన్నపూర్ణ . ప్రిన్సిపాల్ లక్ష్మీ దీప్తి, జాన్ ఉమా శ్రీను, ప్రైమరీ ఇన్ఛార్జ్ ఇంచార్జ్ విశాలి తదితరులు పాల్గొన్నారు.

# రామస్వామికి శ్రద్ధాంజలి తెలిపిన నాయకులు




**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని పెదనెమిల గ్రామానికి చెందిన నాగేల్లి రామస్వామి ఉగాది రోజున ప్రమాదవశాత్తు చెరువులో జారిపడి మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే. రామస్వామి మృతదేహానికి సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో శు క్రవారం పోస్ట్ మార్టం నిర్వహించి అనంతరం స్వగ్రామానికి తరలించారు.విషయం తెలిపిన బీఆర్ఎస్ నాయకులు రామస్వామి పార్థీవ దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సురకంటి లావణ్య-మధుసూధన్ రెడ్డి,గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాషనపల్లి మల్లయ్య, ఉప సర్పంచ్ వల్లమల్ల నరేష్, వార్డు సభ్యులు పురం శ్రవణ్ కుమార్, చింతమల్ల నగేష్,కనకం చక్కని,గుర్రం అనసూయ,పార్టీ నాయకులు సురకంటి నర్సిరెడ్డి,ఎడ్ల శ్రీను, నాగం మల్లారెడ్డి, కాసోజు సత్యనారాయణ, కనకం ప్రభాకర్, కనకం రాము, కనకం రాజు, యువకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇది కేవలం వాగ్దానాల బడ్జెట్ మాత్రమే: సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన మూడవ బడ్జెట్ వాస్తవాలకు దూరంగా, కేవలం వాగ్దానాల బడ్జెట్‌గా మారిందని రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీల అమలుకు ఈ బడ్జెట్‌లో సరైన కేటాయింపులు చేయలేదని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా గతంలో కెసిఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకైనా తగిన నిధులు కేటాయించకపోవడం విచారకరమని పేర్కొన్నారు. ఈ పరిస్థితులు ప్రజా సంక్షేమంపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న నిబద్ధతను, నిజాయితీని చూపిస్తున్నాయని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిజాయితీగా అమలు చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి డిమాండ్ చేశారు.

## పండగలు సంతోషంగా జరుపుకోవాలి

మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్

**క్రైమ్ మిర్రర్,కల్వకుర్తి:** ప్రతి ఒక్కరు పండగలను ఆనందంగా,అసంతోషంగా జరుపుకోవాలని కల్వకుర్తి



మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ అన్నారు. శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వం ద్వారా వచ్చిన రంజాన్ తోఫా వెయ్యి కిట్లను ముస్లిం సోదరులకు చైర్మెన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వైస్ చైర్మెన్ శానవాజ్ ఖాన్ అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి ఏదో విధంగా కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కల్వకుర్తి పట్టణంలో ఈద్గాల అభివృద్ధికి మరింత తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ లు మబ్బు రామరాజు, ఏజాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు రమాకాంత్ రెడ్డి, మసూద్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఖలీల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్తారి శ్రీనివాసులు సోఫీ, వాజీద్, అజీమ్, అయ్యాఖాన్, ముక్తాదర్, ఆరిఫ్, రెహమాన్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వరల్డ్ స్పారో డే వేడుకలు

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** నెలకొండపల్లి మండలం ఆరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో వరల్డ్ స్పారో డే వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలలో భాగంగా లిస్ట్ మేకింగ్ వర్క్ షాప్ మరియు పేపర్ ప్రజెంటేషన్ పోటీలను నిర్వహించడం జరిగినది ఈ పోటీలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొనడం జరిగింది . కార్యక్రమంలో భాగంగా నేషనల్ గ్రీన్ కాప్స్ ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ మరియు పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఇనుముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 20న జరుపుకుంటారు పిచ్చుకల పరిరక్షణ కోసం అవగాహన పెంచడానికి జరుపుకుంటారు ఒకప్పుడు మన ఇళ్ల చుట్టూ సులభంగా కనిపించే పిచ్చుకలు ఇప్పుడు క్రమంగా తగ్గిపోతున్నాయి అనే విషయాన్ని మనకు గుర్తు చేశారు. పిచ్చుకలు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి అని పురుగులను తిని వాటి సంఖ్యను నియంత్రిస్తాయి. అలాగే మొక్కల పరాగసంపర్కంలో కూడా సహాయపడతాయి. కానీ నగరీకరణ, గూళ్ళు కట్టుకునే స్థలాల కొరత, కాలుష్యం, మరియు పురుగుమందుల వినియోగం పెరగడం వలన పిచ్చుకల సంఖ్య తగ్గిపోతుంది. ఆధునిక భవనాలు పిచ్చుకలకు గూళ్ళు కట్టుకునేందుకు అనుకూలంగా లేవు. ఈ రోజున పాఠశాలలు మరియు సమాజాల్లో పలు కార్యక్రమాలు నిర్వహిస్తారు. అవగాహన కార్యక్రమాలు, వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలు, మరియు పిచ్చుకల పరిరక్షణకు సంబంధించిన ప్రచార కార్యక్రమాలు జరుగుతాయి. ప్రజలు పిచ్చుకలకు నీటి పాత్రలు పెట్టడం, ధాన్యాన్ని ఇవ్వడం, గూళ్ళు ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని ప్రోత్సహిస్తారు. ఈ దినోత్సవం మనకు జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన అవసరాన్ని తెలియజేస్తుంది. మనం చేసే చిన్న చిన్న ప్రయత్నాలు కూడా పెద్ద మార్పు తీసుకురాగలవు.



పిచ్చుకలను సంరక్షించడం ద్వారా మనం ప్రకృతిని కాపాడగలము. ప్రపంచ పిచ్చుకల దినోత్సవం ఒక వేడుక మాత్రమే కాదు, అందరి బాధ్యతను గుర్తు చేసే రోజు,ప్రకృతిని రక్షించడం మన అందరి కర్తవ్యం మనం అందరం కలిసి పనిచేసి పిచ్చుకలను కాపాడుకుందాం అని విద్యార్థులకు సూచించారు. ఈ పోటీలలో పిచ్చుక గూళ్ళ తయారు చేసిన విద్యార్థులు గోల్ల నవ్య మొదటి బహుమతి,వడ్డే తేజస్విని ద్వితీయ బహుమతి,చిలకల స్వర్ణ తృతీయ బహుమతిని గెలుచుకున్నారు. స్పే పేపర్ ప్రజెంటేషన్ పోటీలలో సీనియర్ విభాగంలో వినీల ప్రథమ బహుమతి,స్వర్ణ ద్వితీయ బహుమతిని అందుకున్నారు. జూనియర్ విభాగంలో వడ్డే తేజస్విని ప్రథమ బహుమతిని,గోళ్ళ నవ్య ద్వితీయ బహుమతిని, పచ్చిపాల కావ్య తృతీయ బహుమతిని గెలుపొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు రుక్మిణి, ఆంగ్ల ఉపాధ్యాయులు వెంకన్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు నాగుల మేరా, తెలుగు ఉపాధ్యాయులు శైలజ, హిందీ ఉపాధ్యాయులు తారా బేగం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది మండల విద్యాశాఖ అధికారి బి చలపతిరావు కార్యక్రమం గురించి తెలుసుకొని పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థులను అభినందించారు

## మండల కేంద్రంలో ఘనంగా తిరందాసు గోపి వర్ధంతి

సిఐటియు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లాలో సిఐటియు మొట్టమొదటి జిల్లా ప్రధాన కార్యదర్శి తిరందాసు గోపి ఆయన తొమ్మిదవ వర్ధంతిని సిఐటియు వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో వలిగొండ మార్కెట్ యార్డ్ లో గోపి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ మాట్లాడుతూ తిరందాసు గోపి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా యాదాద్రి భువనగిరి జిల్లా మొట్టమొదటి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని,జిల్లాలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించారని సంఘటిత అసంఘటిత కార్మికుల యొక్క సమస్యలు పరిష్కరించడంలో అధికారులను మెప్పించి పరిష్కరించేవారు. గోపి కార్మికుల సమస్యలను పరిష్కరించడంలోని కార్మికులను నాయకులుగా తయారుచేయడంలో ను మంచి నైపుణ్యులు అని కొనియాడారు,గోపి గత 9 సంవత్సరాల క్రితం రామన్నపేట డిగ్రీ కాలేజీ వద్ద కారు ప్రమాదంలో మరణించడం జరిగింది. గోపి మన మధ్య లేకపోవడం కార్మిక వర్గానికి తీరని నష్టమని అన్నారు.



అనంతరం గోపి చిత్రపటంపై పూలు వేసి కార్మికులు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశ, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండె నరసింహ,హమాలీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జన్ని జంగయ్య,చేకూరి నాగేష్ గాడి పెల్లి నరసింహ భూష స్వామి రాములు నర్సింహ వీరస్వామి చంద్రయ్య వెంకటేశం నరసింహ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా ఉన్నం రాజశేఖర్ నియామకం

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం మాజీ సర్పంచ్ ఉన్నం సత్యనారాయణ కుమారుడైన ఉన్నం రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు ఈ మేరకు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గురువారం ఆదేశాలు జారీ చేశారు కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేయడం వల్ల గ్రామంలో ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు సొంత ఖర్చులతో గ్రామాభివృద్ధికి తోడ్పాటు నందించి గ్రామంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో దళిత మహిళను భారీ మెజారిటీతో గెలిపించుకొని మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు నిత్యం పనిచేస్తున్న ఉన్నం రాజశేఖర్ ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి నేడు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా ఎంపిక పట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ బోడ మంగీలాల్ నాయక్ చామకూరి శ్రీనివాస్ పోట్ల కిరణ్ కుమార్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్ వనవాసం నరేందర్ రెడ్డి బచ్చోడు సర్పంచ్ నందిపాటి మల్లికార్జున్ సుబ్లేడ్ మాజీ సర్పంచ్ మండడి ఇజ్రాయిల్ గుగులోత్ మోహన్ పల్లె మల్లయ్య లంజపల్లి శ్రీనివాస్ షేక్ కరీం గూడూరు ఉపేందర్ నల్లబెల్లి లింగన్న బోడ సుదర్శన్ షేక్ నజీర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



# విద్య రంగాన్ని విస్మరించిన ప్రభుత్వం

- బడ్జెట్ లో విద్య రంగానికి మొండి చేయి
- కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అరకోరా నిధులు
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రులు దగ్ధం




**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో)** విద్యారంగ పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనేది ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో విద్యారంగానికి కేటాయించిన నిధులను చూస్తే అర్థమవుతుందని ఇది ముమ్మాటికి విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వం మేనని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటీకాల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ ముందు బడ్జెట్ పత్రను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 8.22% నిధులు కేటాయించడంలోనే విద్యారంగం పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తు శుద్ధి ఉందని తెలిసిందన్నారు ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో డొల్లతనం కనిపిస్తుంది అన్నారు కనీసం విద్యారంగానికి కేటాయించాల్సిన మినిమం బడ్జెట్ను కూడా విద్యారంగని కేటాయించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎన్నికల మేనిఫెస్టోలో కనీసం 15% నిధులు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఈ సంవత్సరానికి 8.22% మాత్రమే కేటాయించడం దారుణం అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పదివేల కోట్ల పెండింగ్ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ఉంటే రాష్ట్ర ప్రభుత్వ మాత్రం కేవలం పెండింగ్ స్కాలర్ షిప్స్ ఫీజు రీయంబర్స్ 4.343 కోట్లు కేటాయించి చేతులు దులుపుకోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి 1000 కోట్లు చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయానికి 400 కోట్లు కేటాయిస్తే రాష్ట్రంలో ఉన్న మిగతా విశ్వవిద్యాలయాల పరిస్థితి ఏంటని ఆయన అన్నారు రాష్ట్రంలో ఉన్న ఉన్నత విశ్వవిద్యాలయాలకు తక్కువ నిధులు. కేటాయించడం తగదు. అన్నారు యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు. సుమారుగా 5000 కోట్ల రూపాయలను కేటాయిస్తే. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పరిస్థితి ఏంటి. సంక్షేమ వసతి గృహాలు. కస్తూరిబా ప్రభుత్వ పాఠశాల ఊసే లేదుఅన్నారు డిగ్రీ కళాశాలలు, ఇంటర్నేషనల్ పాఠశాలలు, స్వంత భవనాలు నిధులు లేవు. ఈ నిధులు విద్యా అభివృద్ధి కోసంకాదు, విద్యాదారిద్ర్యానికి దారి తీస్తాయని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30%అధిక నిధులు కేటాయించి విద్యారంగా అభివృద్ధికి పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని ఆయన కోరారు.లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ రాష్ట్ర సమితి సభ్యులు మాగం లోకేష్ జిల్లా నాయకులు పవన్ గోపి నరేందర్ సాయి పావని కళావతి శశి హేమ మల్లిక తదితరులు పాల్గొన్నారు.



## మల్లు స్వరాజ్యం గారి ఆశయాలను కొనసాగిద్దాం

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** కామ్రేడ్ మల్లు స్వరాజ్యం 4 వ వర్ధంతిని మండల పరిధిలోని శిల్పకుంట్ల గ్రామంలో సిపిఎం నాయకులు నిర్వహించారు.సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం బుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి బాంచన్ దొర కాలు మొక్కుతా అన్న వాళ్ళ తోనే బందుకు పట్టించిన విరవనితా మల్లు స్వరాజ్యం అని అన్నారు.పదమూడు ఏండ్ల వయస్సు లోనే బందుకు చేత పట్టి నైజం నావాబులకు, దొరలకు ఎదురు నిలిచి తెలంగాణ ఝాన్సి రాణి లా పోరాడిన చరిత్ర ఆమెదని అన్నారు. ఈ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే మల్లు దంపతుల విగ్రహాలను రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో ట్యాంక్ బండ్ పైన ఆవిష్కరించాలని కోరారు. వీరి జీవిత చరిత్ర ను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని డిమాండ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అంజపల్లి లక్ష్మయ్య గ్రామ శాఖ కార్యదర్శులు బొజ్జ శ్రీను బత్తుల తిరుమలేష్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి శాఖ సభ్యులు ముండ్ల సంజీవ బత్తుల సూరయ్య బత్తుల రవి ఉప్పుల పరమేష్ తోట్ల శేఖర్ అల్లిపురం శ్రీనివాస్ రెడ్డి కుసు వెంకన్న దగ్గుల రామచంద్రు ఇరుగు రమేష్ తోట్ల వెంకయ్యపంతం పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## మజ్లీస్ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలి

- కాంగ్రెస్, మజ్లిస్ దొందూ దొందే : కొలను శంకర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీ, మజ్లీస్ పార్టీలు దొందు దొందే అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కో-ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కొలను శంకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ఆయన బడంగ్‌పేట్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభ సందర్భంగా శాసనసభలో వందేమాతరం గీతాలాపన జరుగుతుండగా ఎంఐఎం సభ్యులు బైకాట్ చేయడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా తప్పుపడుతుందని మతోన్మాద శాసనసభ్యులను శాశ్వతంగా బహిష్కరించి, మజ్లీస్ పార్టీ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎంఐఎం గుర్తింపును ఎలక్షన్ కమిషన్ రద్దు చేసే వరకు భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందని, అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ప్రకారం మన జాతీయ గీతం వందేమాతర గీతాన్ని గౌరవించాల్సిన అవసరం ఉందని, అలా కాకుండా మజ్లీస్ పార్టీ వారు ఇటీవల అసెంబ్లీలో వందేమాతర గీతాలాపన జరుగుతున్న సమయంలో బైకాట్ చేయడం హేయమైన చర్య అని, ఈ చర్య దేశం పట్ల వారికి ఉన్న గౌరవం పై ప్రశ్నలను లేవనెత్తుతుందని, అసలు వీరి విధేయత ఎవరి పట్ల ఉందని, పార్లమెంట్ సాక్షిగా వారి నాయకులు జై పాలస్తీనా అని నినాదాలు చేసిన తీరును దేశ ప్రజలు ఎలా మరిచిపోతారని, మజ్లీస్ ఎమ్మెల్యేల వైఖరి సిగ్గుచేటు అని ఈ చర్య భారతమాత ఆత్మ కు జాతీయ గేయానికి జరిగిన అవమానమని శంకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో దేశపాక జగన్, రాకేష్, కృష్ణ, మహేశ్వర్ రెడ్డి రామిడి మహేందర్ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం హామీలను తక్షణమే అమలు చేయాలని బిజెపి ఆధ్వర్యంలో ఆర్డీవో కి వినతి పత్రం

- దేవరకొండ భాజపా రూరల్ అధ్యక్షుడు నేనావత్ రాము నాయక్ ఆధ్వర్యంలో అందజేత...



**దేవరకొండ టౌన్ మార్చి 20 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** శుక్రవారం రోజు భారతీయ జనతా పార్టీ దేవరకొండ రూరల్ మండలం అధ్యక్షులు నేనావత్ రాము నాయక్ ఆధ్వర్యంలో ఆర్డీవో కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ జిల్లా ఉపాధ్యక్షులు వాసం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..నెరవేర్చలేని రాష్ట్ర ప్రభుత్వ హామీలను తక్షణమే అమలు చేయాలి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది కానీ వాటిలో ఏ ఒక్క హామీ ఇప్పటికి వరకు పూర్తిగా అమలు కాలేదు ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు మరియు దివాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణం పథకం రైతులకు రైతు భరోసా భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటివరకు కావడం లేదు ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టు బడుల కోసం అప్పులపై ఆధార పడాల్సిన పరిస్థితి ఏర్పడింది అలాగే నివాస ఆదాయం మరియు కుల ధ్రువీకరణ పత్రాల జారిలో తీవ్ర జాప్యం జరుగుతుంది అనేక ప్రభుత్వ పథకాల కు ఈ పత్రాలు ఇంపార్టెంట్ కావడంతో నిర్ణయిత సమయంలో ధ్రువీకరణ పత్రాలు జారీ చేసి అర్హులు నష్టపోకుండా చూడాలని. పై సమస్యలపై ప్రభుత్వం స్పందించి మండల పరిధిలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్, బిజెపి నల్లగొండ జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండాల అంజయ్య, ఎస్టి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అంజి నాయక్, బిజెపి జిల్లా నాయకులు జల్దా భాస్కర్, రెడ్డి శంకర్, జయ రాములు, కేలావత్ శంకర్ నాయక్, సిద్ధు, సముద్రాల సహదేవ్, మునిసి వెంకటేశ్వర్లు, అవ్వారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# డిసిసి ఎక్స్ క్యూటివ్ మెంబర్ గా యం డి ఖుర్షిద్

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు 3 వ వార్డు మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు యం డి ఖుర్షిద్ ను గురువారంనిర్వహించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి పాలకవర్గంలో ఎక్సి క్యూటివ్ మెంబర్ గా నియమించారు ఈ సందర్భంగా ఖుర్షిద్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్



ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు భువనగిరిశాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ కోసం ఎల్లవేళలా ముందుండి పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తానని తెలియజేశారు.

# వెంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణ స్థలంలో ఉగాది వేడుకలు

పెద్ద సంఖ్యలో పాల్గొన్న గ్రామస్తులు





**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** మునుగోడు మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం గాంధీనగర్ కాలనీలో నూతనంగా నిర్మాణం చేపట్టబోతున్న వెంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణం స్థలంలో పరాభవ నామ సంవత్సర ఉగాది తెలుగు సంవత్సర వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించారు..ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్ లు పాల్గొని గ్రామస్తులతో కలిసి పూజలు నిర్వహించారు..అభిలాష్ పంతులు పంచాంగ శ్రవణం చదివి వినిపించారు..సర్పంచ్ మాట్లాడుతూ నూతనంగా నిర్మించే వెంకటేశ్వర స్వామి ఆలయానికి గ్రామస్థులు తమ వంతుగా సహాయ సహకారాలు అందించి,త్వరితగతిన నిర్మాణం పూర్తి అయ్యేలా తోడ్పడాలని కోరారు.. దుమ్మాటి చెన్నయ్య 50 వేల రూపాయలు గుడి నిర్మాణానికి అందజేశారు. సత్య ఫంక్షన్ హాల్ చిలువేరు సత్యనారాయణ ఆలయంలో నీటి వసతి సదుపాయం కొరకు బోరు వేయిస్తామని ముందుకు వచ్చారు.మధుసూదన్ రెడ్డి 200 సిమెంట్ బస్తాలు ఇవ్వడానికి ముందుకు వచ్చారు....ఈ సందర్భంగా వీరిని గ్రామస్తులు అభినందించారు...కర్నాటి పెద్ద మల్లయ్య, సాగర్ల శ్రీను,సంగిశెట్టి పరమేశ్, పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్, యారసాని రాములు, దొమ్మాటి రాజు,జానీ, యాట రామసాని,దుబ్బ వెంకన్న,రెవెల్లి మారయ్య,పాలకూరి లక్ష్మయ్య,, బొడ్డుపల్లి ముత్యాలు,, నరసింహ,, యాదయ్య, వెంకటయ్య, రాజు, శ్రీకాంత్, గ్రామస్థులు పాల్గొన్నారు.,.

# యువతను పూర్తిగా మోసం చేసింది

తెలంగాణ ఉద్యమకారుడు,

బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు

ఉప్పు కృష్ణ



**యాదాద్రి భువనగిరి, మార్చి 20(క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం అంకెలతో గారడి చేస్తుందని యువతను పూర్తిగా మోసం చేసిందని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు ఉప్పు కృష్ణ అన్నారు. ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి గత ప్రభుత్వం ఇచ్చిన 60 వేల ఉద్యోగాలని మేమే భర్తీ చేసాము అన్నట్లుగా ప్రకటించుకోవడం విడ్డూరంగా ఉందని, రాజీవ్ యువ వికాసమని స్కీము ప్రకటించి గ్రామీణ ప్రాంతాలలో ఎంతమందికి లబ్ధి చేకూరిందో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లెక్కల కోసం అంకెలు సంఖ్యల పేరుతో గొప్పలకు పోతుంది తప్పితే ప్రభుత్వం నిరుద్యోగ యువతను పూర్తిగా మోసం చేసిందని అన్నారు. స్వయం ఉపాధి పెంపొందించే విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఉద్యోగాలు ఉపాధి కల్పన విషయంలో సరైన కార్యాచరణ ప్రభుత్వం దగ్గర లేదని ఎద్దేవా చేశారు. కొత్త కొత్త స్కీముల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పెద్ద స్కాములకు పాల్పడుతుంది. ప్రభుత్వ పాఠశాలలో మౌలికవసతులు కల్పించి వాటిని పటిష్టం చేయకుండా ఖాళీగా ఉన్నటువంటి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా కనీస సౌకర్యాలు కల్పించకుండా సొంత భవనాలు నిర్మించకుండా యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ పేరుతో 5000 కోట్ల దోపిడీకి తెరలేపిందని తెలిపారు. గడిచిన విద్యా సంవత్సరం రాష్ట్రంలో 1400 పాఠశాలలను మూసివేసారని వాటిని తెరిపించే ప్రయత్నాలు ఏమి చేయకుండా కొత్త స్కూలు నిర్మిస్తామని ప్రకటించడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు. స్వాతంత్రం వచ్చి 70 ఏళ్ళు గడిచిపోయిందని గొప్పలు చెప్పుకుంటున్న సందర్భంలో కనీసం ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు మంచినీటి సౌకర్యం లేదని వాటిని అందించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని ఆరోపించారు. అమరవీరుల కుటుంబాలను అవమానపరచడమే కాకుండా ఉద్యమకారులను మొత్తం కూడా మోసం చేసిందని ఈ బడ్జెట్ లో వారి ఊసే ఎత్తకపోవడం తెలంగాణ సమాజం గమనిస్తుందని అన్నారు. అమరవీరుల కుటుంబాలను ఆదుకుంటామని ఉద్యోగాలు కల్పిస్తామని ఆర్థిక సహకారం అందిస్తామని ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం తో పాటు ప్రభుత్వ పింఛను వచ్చేలా చర్యలు చేపడతామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి వాటిని ఊసే ఎత్తకపోవడం గమనార్హం అన్నారు. తులం బంగారానికి తూట్లు పొడిచి, కళ్యాణ లక్ష్మి చెక్కులే ఆలస్యంగా లబ్ధిదారులకు అందుతున్నాయని తెలిపారు. ఆరోగ్యారంటీలకు 50 వేల కోట్లు కేటాయించామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం గతంలో పూర్తిస్థాయిలో ఏ ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయలేదని. మహాలక్ష్మి పథకం పెట్టిన తర్వాత చాలా రూట్లలో ఆర్టీసీ బస్సులు రద్దు చేశారని మిగిలిన అన్ని బస్సు చార్జీలు పెంచాలని, గృహజ్యోతి పథకం ద్వారా కనీసం 40% ప్రజలు కూడా లబ్ధి పొందడం లేదని తెలిపారు. యువతను ఉద్యమకారులను మోసం చేసి వంచించిన బడ్జెట్లో వంచించారని ఎలాంటి కేటాయింపులు ఎలాంటి సానుకూల ప్రకటనలు కూడా రాకుండా మోసం చేశారని అన్నారు.

# కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక



**కోదాడ మార్చి 20 క్రైమ్ మిర్రర్:** కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ నూతన కమిటీని ఈరోజు కోర్ కమిటీ చైర్మన్ రెవ డాక్టర్.కె శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. నియోజకవర్గ అధ్యక్షుడిగా కె రామారావు.గౌరవ అధ్యక్షులుగా యేసురత్నం, వైస్ ప్రెసిడెంట్ జూ.దేవిద్రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రా.రమేష్ ,సెక్రటరీగా పాఖ కోర్నేలిబాబు, జాయింట్ సెక్రెటరీ జ. దానియేలు,ట్రెజరర్. ప్రా. పాల్ చారి , చీఫ్ --కో -ఆర్డినేటర్ వీ. ఇస్మాయేల్,ఏకగ్రీవంగా ఏర్పాటు చేయబడినారు.క్రమశిక్షణ కమిటీ చైర్మన్గా రెవరెండ్ డాక్టర్.వి.యేసయ్య, వైస్ చైర్మన్గా శాంత వర్ధన్, ఎ.ఇర్మియా లు ఏర్పాటు చేయబడినారు.కోదాడ పట్టణ కమిటీ అధ్యక్షుడుగా రెవరెండ్ సైమన్, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.ప్రభుదాస్, గౌరవ అధ్యక్షులుగా జోసఫ్ రాజు, వైస్ ప్రెసిడెంట్.గుండు దానియేల్, సెక్రటరీ జి.ఆమోస్, ట్రెజరర్. దీ.నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.యూత్ కమిటీ ప్రెసిడెంట్ గా కె. సురేష్ , ఉపాధ్యక్షులుగా. ప్రా.నిస్సి , సెక్రటరీ ప్రియదర్శన్, ట్రెజరర్ కే ఎనోష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ క్రైస్తవ నాయకులు బిషప్. పా. జీ.శామ్యూల్, దాకూరి ప్రభుదాస్ పరంజ్యోతి గుడిబండ ఏసయ్య లాజర్, సిల్వరాజు, గబ్రీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఆశించిన ప్రయోజనాలకు లేని బడ్జెట్ : ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ -మిశ్రమ బడ్జెట్




**మునుగోడు క్రైమ్ మిర్రర్:** రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ పట్ల సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అసంతృప్తి వ్యక్తపరిచారు. ఈ బడ్జెట్ మిశ్రమ బడ్జెట్ అని, ప్రజలకు ఆశించిన ప్రయోజనాలు లేవని, ముఖ్యంగా పెన్షన్లు రెట్టింపు చేయలేదని, గీత కార్మికులు, యాదవులు, ముదిరాజులు, చేనేత కార్మికులు వంటి వృత్తి సంఘాలకు బడ్జెట్లో ప్రస్తావన లేదని పేర్కొన్నారు.విద్యకు 20% డిమాండ్ చేస్తుంటే 8% మాత్రమే కేటాయించారని, ఆరోగ్యానికి 4% మాత్రమే కేటాయించారని తెలిపారు.కొత్తగా ఇందిరమ్మ బీమా పథకం కింద ప్రతి కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు ఇస్తున్నారని పేర్కొన్నారు.నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో, నైపుణ్యాభివృద్ధిలో ఈ బడ్జెట్ దిశా నిర్దేశం చేయలేకపోయిందని ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల భర్తీపై స్పష్టత లోపించిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బడ్జెట్ కేవలం అసెంబ్లీ ప్రసంగాలకి పరిమితం కాకుండా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడేలా ఉండాలని కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేసేలా పారదర్శకమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ తరఫున కోరుతున్నాను అని ఈ సందర్భంగా తెలిపినారు.

# కడారి శివాజీ పూలమాల నివాళులు అర్పించిన

దైద రవీందర్

**కట్టంగూర్ క్రైమ్ మిర్రర్:** కట్టంగూర్ మండలం ఎరసానిగూడెం గ్రామానికి చెందిన కడారి జానయ్య యాదవ్ కుమారుడైన కడారి శివాజీ యాదవ్(18సంవత్సరాలు) రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాల నివాళులు అర్పించి దహన సంస్కారాల నిమిత్తం 5000(ఐదు వేయిల రూపాయలు)ఆర్థిక సహాయం చేసిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎరసాని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాపాల రాఘవరెడ్డి, కొమ్మనవైన శంకర్ యాదవ్, చెరుకు యాదయ్య, నాలుగవ వార్డు మెంబర్ కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, రెండవ వార్డ్ మెంబర్ గంగాదేవి నాగమ్మ లింగస్వామి, ఏడవ వార్డు మెంబర్ ముప్పిడి శిరీష శంకర్, బండారు నరేష్, ముప్పిడి నరసింహ, కర్రు నరసింహ, యాపాల వెంకటరెడ్డి, కడారి వెంకన్న,. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మురుగు కూపంలో మైలర్‌దేవ్‌పల్లి.. నరకప్రాయంగా ఓల్డ్ కర్నూల్ రోడ్డు

**డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం.. దుర్గంధంతో ప్రయాణికుల ఇక్కట్లు**

**తాత్కాలిక మరమ్మతులతో కాలక్షేపం చేస్తున్న అధికారులు**



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ ఓల్డ్ కర్నూల్ రోడ్డుపై నరకం కనిపిస్తోంది. రాంచరణ్ ఆయిల్ మిల్, శివ సాయి ధర్మ కాంట పరిసరాల్లో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైపోయింది. గత కొంతకాలంగా ఇక్కడ మురుగు నీరు రోడ్లపైనే ఏరులై పారుతున్నా, అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ప్రధాన రహదారి పక్కనే నిలిచిపోయిన మురుగు నీరు తీవ్ర దుర్గంధాన్ని వెదజల్లుతోంది. దీంతో అటుగా వెళ్లే పాదచారులు ముక్కు మూసుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. నిత్యం వందలాది వాహనాలు తిరిగే ఈ మార్గంలో మురుగు నీరు నిలిచి ఉండటంతో వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పాదచారులు అడుగు తీసి అడుగు వేయడానికి కూడా భయానికి గురవుతున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది పేరుకే వచ్చి పనులు చేస్తున్నారని, అవి కేవలం తాత్కాలికమేనని స్థానికులు ఆరోపిస్తున్నారు. శాశ్వత పరిష్కారం చూపడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాంతం అంటువ్యాధులకు నిలయంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని బాధితులు పేర్కొంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి, తాత్కాలిక చిట్కాలతో కాలక్షేపం చేయకుండా డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్థానిక నివాసితులు హెచ్చరిస్తున్నారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి సీపీఐ

**ఎండిన పొలాలను పరిశీలిస్తున్న సిపిఐ ప్రతినిధి బృందం**



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 20(క్రైమ్ మిర్రర్):** వరి పంట వేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం చిల్లాపురం లచ్చమ్మ గూడెం గ్రామాలలో వరి పంట వేసి ఎండిపోయిన రైతుల పొలాలను సిపిఐ మండల సమితి నాయకులు,రైతు సంఘం నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది.అనంతరం వ్యవసాయ అధికారి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండుతున్న ఎండలకు భూగర్భ జలాలు అడుగంటి చాలా గ్రామాలలో పొట్ట కొచ్చిన వరి చేను నెర్రెలు వారి ఎండిపోయినదని ఆరుకాలం కష్టపడి పంట చేతికొచ్చే సమయంలో నీరు లేక ఎండిపోవడం మూలంగా రైతులు అప్పు చేసి పెట్టుబడులు పెట్టి అప్పులు తీర్చలేక పెట్టుబడి రాక చాలా మంది ఆర్థికంగా నష్టపోతున్నారని వ్యవసాయ అధికారులు మండలంలోని అన్ని గ్రామాలను క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి ప్రభుత్వానికి ఒక నివేదిక ఇచ్చి నష్టపోయిన రైతులకు ఎకరానికి 40 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు పల్లె మల్లారెడ్డి నల్లవెల్లి ముత్యాలు కొప్పు సుధాకర్ దుబ్బాక కిషన్ రావుల ప్రశాంత్ మారగొని నాగరాజు ఈద మల్లయ్య పాలకూరి లక్ష్మమ్మ ,గండికోట లక్ష్మమ్మ , కొప్పు శివయ్య ,ఎల్లయ్య బొడ్డు లింగయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా పట్ల పాలకుల నిర్లక్ష్యం సహించరానిది

**జర్నలిస్టులను నిరాశపరిచిన రాష్ట్ర బడ్జెట్ : టీడబ్ల్యూజేఎఫ్ నేత మామిడి సోమయ్య**



**హైదరాబాద్(క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి కేటాయింపులు చేయకుండా మొండి చేయి చూపిందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయింపులు చేసిన ప్రభుత్వం జర్నలిస్టులకు సంబంధించి ఎటువంటి ప్రస్తావన చేయకపోవడం, నిధులు కేటాయించకపోవడం అన్యాయమని ఆయన పేర్కొన్నారు. గత రెండేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులను విస్మరించిందని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ ను పూర్తిగా నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి దాకా చిన్న మధ్యతర పత్రికలకు ఇచ్చిన అడ్వర్టైజ్మెంట్ల బిల్లులు కూడా చెల్లించకపోవడం విచారకరమని అదే విధంగా మీడియా అకాడమీకి బడ్జెట్లో ఏమి చెప్పలేదని, బడ్జెట్ లో నిధులు కేటాయించకుండా జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలను ఎలా అమలు చేస్తారని, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, సంక్షేమ కార్యక్రమాల అంశాలేమీ చెప్పలేదని, ప్రభుత్వం వచ్చిన తరువాత జర్నలిస్టులకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని, చనిపోయిన జర్నలిస్టులకు ఇచ్చే ఆర్థిక సహాయం పెంచాలని, ఇళ్ల స్థలాలు కేటాయించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని గత రెండేళ్లుగా తాము ప్రభుత్వాన్ని పదేపదే కోరుతున్నప్పటికీ ప్రభుత్వం తమ డిమాండ్లను పెడచెవిన పెడుతూ జర్నలిస్టులను నిర్లక్ష్యం చేస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఈ బడ్జెట్ పై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాజం దృష్టికి తీసుకుపోతున్న మీడియా పట్ల పాలకులు పూర్తి నిర్లక్ష్యం వహించడం సహించరానిదని, తక్షణమే జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల నిరసన తెలియజేయాల్సి వస్తుందని మామిడి సోమయ్య హెచ్చరించారు.

# విబి – జి రామ్ జి చట్టాన్ని రద్దు చేసి, పాత చట్టాన్ని కొనసాగించాలని

**ఉపాధి కార్మికులు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి**

**చేసిన పనికి కార్మికులకు పే స్లిప్ లు ఇవ్వాలి, పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా**

**భువనగిరి, మార్చి 20(క్రైమ్ మిర్రర్):** మోడీ ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల, పేదల పొట్ట గోట్టడానికి తీసుకువచ్చిన విబి – జి రామ్ జి చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఇప్పటికైనా ఉపాధి హామీ కార్మికులు పనిచేసిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కోరినారు. శుక్రవారం భువనగిరి మండల పరిధిలోని తాజ్ పూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికుల పని ప్రదేశాన్ని జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్యతో కలిసి సందర్శించడం జరిగింది. అనంతరం వారి సమస్యలను తెలుసుకున్న తర్వాత వారిని ఉద్దేశించి నర్సింహ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి గ్రామీణ పేదలకు, వ్యవసాయ కార్మికులకు రెండు పూటల బువ్వ పెడుతు, ఆర్థికంగా ఉపయోగపడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయడానికి కుట్రలు చేస్తుందని విమర్శించారు. అధికారం చేపట్టిన ఈ 11 సంవత్సరాల నుండి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కొత్త కొత్త జీవోలు తీసుకొచ్చి ఉపాధి హామీ కార్మికులను అనేక ఇబ్బందులు పెట్టారని అన్నారు. పని ప్రదేశాల్లో తాగడానికి నీళ్లు ఇవ్వకుండా, నిలువ నీడ లేకుండా, వారం వారం చేసిన పనికి డబ్బులు చెల్లించకుండా, పనిచేస్తున్నప్పుడు ఫోటోలు దిగి పెట్టాలని వేధించారని వేధిస్తున్నారని అన్నారు. ఇప్పుడేమో అసలు ఉపాధి హామీ చట్టం లేకుండా జి రామ్ జి చట్టం తెచ్చి ఉపాధి హామీ కార్మికుల హక్కులను కూడా కాలరాసారని అన్నారు. 100% నిధులనుండి కేంద్రం తప్పుకొని రాష్ట్రా ప్రభుత్వాలు కూడా 40 శాతం నిధులు ఖర్చు చేయాలని పేరుతో ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నారని ఈ కుట్రలను కార్మికులు ఐక్యంగా తిప్పికొట్టాలని నర్సింహ పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, చీమలకొండూరు సర్పంచ్ పల్లెర్ల అంజయ్య మాట్లాడుతూ నాలుగు నెలలకు పైగా కార్మికులకు చేసిన పనికి డబ్బులు చెల్లించకపోతే కుటుంబాలు ఏ విధంగా గడుస్తాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జాబు కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వము ఎందుకు నూతన జాబు కార్డులు ఇవ్వడం లేదని అన్నారు. అనేకమంది పని లేక జాబు కార్డు లేక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలని, నూతన జాబు కార్డులు ఇవ్వాలని, జి రామ్ జి చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయకుండా పాత చట్టాన్ని అమలు చేసే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రామస్వామి, ఉపాధి కూలీలు బోమ్మారపు లావణ్య, శిరిష , లక్ష్మి, స్వాతి, సంగీత, ధనలక్ష్మి, క్రిష్ణ, రాంపల్లి శ్రీలత, లావణ్య,మమత, పల్లెపాటి శోభారాణి, లక్ష్మి, ర్యాకల లావణ్య, వరిగంటి రమాదేవి, లక్ష్మి, లావణ్య, గుండ్లపల్లి జ్యోతి, బీటుకూరు నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

